



సూర్య
నేటి దినపత్రిక
ఉత్తరాంధ్ర
www.suryaa.com
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం
మంగళవారం
14-5-2024
పేజీలు 6


# భిన్నమైన తీర్పు..!

## ఈవీఎంలో నిక్షిప్తం...!

## ఆఖరి వరకూ అంతు చిక్కని ఓటర్ నాడి




విశాఖపట్నం, మే 13, మేజర్‌న్యూస్ :ఓటర్ నాడి ఈ సారి భిన్నంగా ఉంది. ఎవరూ బయటపడకుండా చాలా తెలివిగా ఓటింగ్ వేశారు. గుట్టు చప్పుడు కాకుండా... గమ్మత్తుగా... గంప గుత్తగా గుద్దేశారు. రాష్ట్ర అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ఓటర్ ఆలోచించినట్టు తెలుస్తోంది. ప్రతీ నెలా వ్యక్తిగత నగదు అందుకుంటున్నా ఓటర్ దానికి ఏ మాత్రం లొంగకుండా ధైర్యంగానే నిలబడినట్టు అర్థమవుతోంది. కొన్ని చోట్లఈ ఈ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కసిదీరా ఓటేసినట్టు కనిపిస్తోంది. మరి కొన్ని చోట్ల అధికార పార్టీ కోసం కుమ్మేశారు. కొత్తగా ఓటు హక్కు పొందిన యువత ఉత్సాహంగా ఎన్నికల్లో నిజాయితీగా నిష్పక్షపాతంగా ఓటేశారు. వారంతా తమతమ కుటుంబాల్లో ఓటుకు డబ్బులు తీసుకోవద్దంటూ ప్రచారం సైతం నిర్వహించారు. కొత్తగా ఓటేసిన యువత అంతా నిక్కచ్చిగా ఓటును మాత్రం తాము అనుకున్న వారికే ఓటేశామని కుండ బద్దలు కొట్టారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా భవిష్యత్తుకు బాటలు వేసే పార్టీకే అండదండలు అందించామని చెప్పారంటే యువత ఏ మార్పును కోరుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. యువతతో పాటు మహిళలు, ఉద్యోగులు కూడా భిన్నమైన తీర్పు ఇచ్చారని ప్రచారం జరుగుతోంది. ఈ సారి ఎన్నికలు మొదటి నుంచీ సైలెంట్‌గానే ఉన్నాయి. చిరు జల్లులతో ప్రారంభమైన ఎన్నికలు ఆఖరికి హుదూద్ తుఫానులా మారుతుందన్నది ఎవరూ గుర్తించలేకపోయారు. ఇప్పుడు ఎవరికీ అంతుచిక్కని రీతిలో ఓటింగ్ నాడే అసలు సిసలైన ఓటర్ నాడి బయటపడుతోంది. డబ్బులు చేతికందేవరకూ గుట్టు విప్పని ఓటర్ ఓటేసి వచ్చిన తర్వాత మాత్రం తన మనస్సులోని మాట ఆచితూచి చెబుతున్నారంటే పరిస్థితి ఊహించుకోవచ్చునని మేధావి వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**చెదురుమదురు ఘటనలు మినహా..!**

ఉమ్మడి విశాఖ జిల్లాలో చెదురుమదురు ఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. పోలింగ్ కూడా సజావుగానే సాగింది. కొన్ని చోట్ల మిగతా 2లో

# ఉత్తరాంధ్రలో ప్రశాంతంగా పోలింగ్




# ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

## -కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించిన కలెక్టర్ మల్లికార్జున

## -ఓటేసిన అధికారులు, రాజకీయల ప్రముఖులు

## -ఉత్సాహం చూపిన ఓటర్లు... సాయంత్రం 5 గంటల వరకు 59.39

## -శాతం పోలింగ్ నమోదు



విశాఖపట్టణం, మే 13, మేజర్‌న్యూస్ : విశాఖ జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 7 గంటలకు జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. అక్కడక్కడా ఈవిఎంల్లో స్వల్ప అవాంతరాలు తలెత్తగా, వెంటనే అధికారులు స్పందించి సరిచేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1991 పోలింగ్ కేంద్రాల్లో తొలుత పోలింగ్ మందకొడిగా ప్రారంభమైనప్పటికీ, ఆ తరువాత జోరందుకుంది. ఉదయం 6.00 గంటల ఉంచి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున ఆదేశాల మేరకు ఉదయం 5.30 గంటలకే చాలా పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. ఎండను దృష్టిలో ఉంచుకొని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నీడ కోసం టెంట్లు వేశారు. తాగునీరు, బయో టాయిలెట్లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పలు చోట్ల అంగన్వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నపిల్లల సంరక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వృద్దులు, విభిన్న ప్రతిభావంతుల కోసం 1,000 వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల్లోకి చేరుకోవడానికి ర్యాంపులు కూడా ఉండటంతో దివ్యాంగులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందీ కలగలేదు. అంధుల కోసం అభ్యర్థుల జాబితాలను బ్రెయిలీ లిపిలో పోలింగ్ కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచటం విశేషం. జిల్లాలోని మొత్తం 11 మోడల్ పోలింగ్ కేంద్రాల్లో మరిన్ని అదనపు హంగులు ఏర్పాటు చేశారు.

కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ పర్యవేక్షణ...!

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూమ్ నుంచి పోలింగ్ ప్రక్రియను రోజంతా పర్యవేక్షించారు. ఉదయం 5.00 గంటలకే కలెక్టరేట్ కు చేరుకున్న ఆయన కమాండ్ కంట్రోల్ రూమ్ ను సందర్శించి అక్కడ పరిస్థితిని గమనించారు. డ్యాష్ బోర్డు ద్వారా పోలింగ్ కేంద్రాలను చూశారు. అప్పటి నుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా, ఆర్‌ఓల ద్వారా పోలింగ్ బూత్‌ల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వచ్చారు. అవసరమైన మేరకు ఆదేశాలను జారీ చేసి పోలింగ్ సిబ్బందిని నడిపించారు. ఉదయం నిర్ణీత సమయానికి మాక్ పోల్ పూర్తి చేసే విధంగా పోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈవీఎంల్లో సమస్యలు తలెత్తిన చోట, వెంటనే సంబంధిత అధికారులను హెచ్చరించి, వాటిని సరిచేసి, పోలింగ్ కొనసాగే విధంగా మిగతా 2లో

# సుడిగాం ,బందలొప్పిలో ఉద్రిక్తత

## ఇరు పార్టీల కార్యకర్తల తోపులాట, ఘర్షణ-పలుచోట్ల

## ఈవీఎం యంత్రాల స్వల్పమురాయింపు-పోలింగ్ కేంద్రాల వద్ద మాజీ వాలంటీర్ల హడావిడి



పార్వతీపురం రూరల్ మే 13 (మేజర్ న్యూస్): మండలంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ముగిసాయి. ప్రధానంగా అక్కడక్కడ చిన్నప్పటి చెదురు ముదురు సంఘటన తప్ప ఎన్నికలో ఓటర్లు స్వచ్ఛందంగా పాల్గొని వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నడు లేని విధంగా మండలంలో 50% పైగా ఓటింగ్ జరిగినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఈ ఓటింగ్ లో పురుషులకు దీటుగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును ఉపయోగించుకున్నారు .అయితే ప్రధానంగా సుడిగాం, బంధనొప్పి పంచాయతీ పరిధిలో ఇరు పార్టీలకు చెందిన కార్యకర్తలు బాహాబాహులకు దిగారు. పోలింగ్ స్టేషన్ ఆవరణలోనే ఇద్దరు ముష్టి యుద్ధానికి దిగడంతో పోలీసులు జోక్యం చేసుకొని వారిని చెదరగొట్టే ప్రయత్నం చేశారు. ఒక అంతటికి పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో రూరల్ ఎస్సై దినకర్ మిగతా 2లో



# ఓటుహక్కును వినియోగించుకున్న ప్రముఖులు

## -కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షించిన కలెక్టర్ నాగలక్ష్మి-ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



విజయనగరంబ్యూరో మే 13 :(మేజర్ న్యూస్): జిల్లాలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 7 గంటలకు జిల్లా వ్యాప్తంగా పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. అక్కడక్కడా ఈవిఎంల్లో స్వల్ప అవాంతరాలు తలెత్తగా, వెంటనే అధికారులు స్పందించి సరిచేశారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 1847 పోలింగ్ కేంద్రాల్లో తొలుత పోలింగ్ మందకొడిగా ప్రారంభమైనప్పటికీ, ఆ తరువాత పుంజుకుంది. ఉదయం 7 గంటలకే పోలింగ్ కేంద్రాలవద్ద ఓటర్లు బారులు తీరి ఉన్నారు. జిల్లా ఎన్నికల అధికారి నాగలక్ష్మి ఆదేశాల మేరకు ఉదయం 5.30 గంటలకే చాలా పోలింగ్ కేంద్రాల్లో మాక్ పోలింగ్ ప్రక్రియ పూర్తి చేశారు. ఎండను దృష్టిలో ఉంచుకొని అన్ని పోలింగ్ కేంద్రాల్లో నీడ కోసం టెంట్లు వేశారు. త్రాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పలు చోట్ల అంగన్ వాడీ మిగతా 2లో







విశాఖ జిల్లా కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించి పరిస్థితిని సమీక్షించిన సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ

# ఎన్నికలు బహిష్కరించిన 3 గ్రామాల ప్రజలు

పాడేరు: మే 13:మేజర్ న్యూస్:డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజంగ్యంలో రూపొందించిన ఎంతో విలువైనఓటు హక్కును పాలకుల వివక్షకు వ్యతిరేక తో ఏకంగా నిరసన రూపంలో ఓటు వేయకుండా 3 గ్రామాల ప్రజలు ఎంతో ప్రతిష్టాత్మకంగా సోమవారం ఈనెల 13 న చేపట్టిన ఎన్నికలను బహిష్కరించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. అరకు నియోజకవర్గం , పెదబయలు మండలం,అతి మారుమూల గిన్నెలకోట పంచాయతీ పరిధిలో గల తమలం, కోర్జంగి, కంచురాయి గ్రామాలకు చెందిన గిరిజనులంత ఏకమై ఒకటే నినాదంతో సార్వత్రిక ఎన్నికలు బహిష్కరించాలని నిర్ణయం తీసుకున్నారు. ఎన్నిక నిర్వహణ అధికార్లు, రాజకీయ నాయకులు ఎంత చెప్పినా వినిపించుకోలేదు కాదా మా నినాదం ఒకటే వెనుతిరగండని వెన్నకి పంపించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మీడియాతో మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు గడుస్తున్న మా 3 గ్రామాలకు కనీస సౌక్యాలు కల్పించ లేదనీ, తాగునీరు, సాగునీరు, రోడ్ సౌకర్యాలు కలిప్పంచడంలో పాలకులు,అధికారులు పూర్తిగా విఫలం అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్ని సార్లు అధికార్లకు వినతి పత్రాలు అందజేసిన నేటికీ మాకోసం పట్టించు కొన్న నాథుడే కరువయ్యారని, ఇప్పుడు ఓటు వేసి చేసేదేముందని ఆరోజు మా ఓటుకు విలువ లేదని, నేడు కూడా మా ఓటుకు విలువలేదని బావిస్తూనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు.



ఇప్పటికైనా అధికార్లు, రాజకీయ నాయకులు,ప్రజాప్రతినిధులు స్పందించి తాగునీరు సాగునీరు రోడ్ సౌకర్యాలు కల్పించకలని విజ్ఞప్తి చేశారు.లేడంటే రాబోయే రోజుల్లో వచ్చే ఏ ఎన్నికలైనా ఇలాగే బహిష్కరిస్తామని, మా బ్రతుకులు అలాగే సాగిస్తామని ఆవేదన వ్యక్తంచేస్తూ హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు.

### చెదురుముదురు సంఘటనలు మినహా అనకాపల్లి జిల్లాలో

# పోలింగ్ ప్రశాంతంగా జరిగింది

## పలుచోట్ల ఈవీఎంలు పై ఓటు వేసే వారికి అవగాహన లేకపోవడంతో సాయంత్రం 6 దాటిన పోలింగ్ కొనసాగుతోంది

## సరైన పోలీస్ బందోబస్తు నిర్వహించకపోవడంతో పోలింగ్ బూత్ లో చిన్నపాటి అల్లర్లకు దారి తీసాయి



**అనకాపల్లి, మే 30, సూర్య ప్రతినిధి**

జిల్లాలో అనకాపల్లిపార్లమెంటు స్థానానికి ,6 అసెంబ్లీ నియోజకవర్గాలు , అనకాపల్లి చోడవరం మాడుగుల నర్సీపట్నం పాయకరావుపేట ఎలమంచిలి నియోజకవర్గాల్లో చెదురుముదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరుగుతోంది . పోలింగ్ బూత్ ల వద్ద సరైన పోలీస్ బందోబస్తు లేకపోవడంతో పోలింగ్ సిబ్బంది ఓటర్లను లైన్ లో పెట్టులే కున్న పరిస్థితి ఏర్పడింది.చాలా చోట్ల సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసే సమయానికి పోలింగ్ బూత్ పరిధిలో ఉన్నవారికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటింగ్ ను కొనసాగిస్తున్నారు .అనకాపల్లి జిల్లాలో పోలింగ్ శాతం 69.3 శాతం కాగా నియోజకవర్గాలకు సంబంధించి అనకాపల్లి అసెంబ్లీ 76 .58శాతం,చోడవరం 72.13 శాతం,మాడుగుల 71 .శాతం, ఎలమంచిలి 67.98శాతం పాయకరావుపేట 62.38శాతం,నర్సీపట్నం 67.95. శాతం. రాత్రి 8 గంటల వరకు జరిగినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు. పోలింగ్ బూత్ లో సాయంత్రం 6:00 దాటిన తర్వాత కూడా ఓటర్ లు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు క్యూలైన్లో మిగతా 2లో

# ఉత్తరాంధ్రలో ప్రశాంతంగా పోలింగ్

**- చెదురుమదురు ఘటనలు మినహా అంతా ప్రశాంతం**

విశాఖపట్నం, మే 13, మేజర్‌న్యూస్ :ఉత్తరాంధ్ర జిల్లాల్లో పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. సోమవారం ఉదయం నుంచీ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు క్యూ కట్టారు. కొన్ని చోట్ల తీవ్రమైన ఎండ...మరి కొన్ని చోట్ల చిరు జల్లుల్లో నిల్చొని మరీ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నా ఓటర్లు ఏ మాత్రం వెనుకంజ వేయలేదు. దాదాపు అన్ని నియోజక వర్గాల్లోనూ ఓటర్లు పోటాపోటీగానే ఓటింగ్‌కు హాజరయ్యారు. మరీ ముఖ్యంగా చెప్పుకోవాలంటే అల్లూరి సీతారామరాజు జిల్లాలో మాత్రమే కాస్త మందకొడిగా ఓటింగ్ జరిగిందని సమాచారం ఉంది. ఈ నియోజక వర్గంలో రాష్ట్రంలోనే అత్యల్ప ఓటింగ్ నమోదయినట్టు ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. విశాఖ అర్బన్ జిల్లాలో అయితే రాత్రి 8 గంటల వరకూ కొన్ని పోలింగ్ బూత్‌లలో ఓటింగ్‌కు అనుమతిచ్చారు. కొన్ని చోట్ల చెదురుమదురు ఘటనలు మినహా ఉత్తరాంధ్రలో పోలింగ్ ప్రశాంతంగానే ముగిసిందని అధికారులు వెల్లడించారు. విశాఖలో కొన్ని పోలింగ్ బూత్‌లలో నిర్ణీత వేళలకు బదులుగా కాస్త ఆలస్యంగానే పోలింగ్ ప్రారంభమైంది. ఈవీఎం మెషీన్లు కొన్ని చోట్ల మొరాయించడంతో ఈ ఘటన చోటు చేసుకున్నట్టు తెలిసింది. అయితే అర గంట వ్యవధిలోనే మెషీన్లను సరి చేసి పోలింగ్‌కు ఏర్పాట్లు చేయడంతో అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. వాస్తవానికి అన్ని ఈవీఎం మెషీన్లను పూర్తి స్థాయిలో తనిఖీ చేసిన తర్వాతే పోలింగ్ స్టేషన్‌లకు తరలించారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని అధికార యంత్రాంగం నిర్ధారించిన తర్వాతే వాటిని బూత్‌ల వారీగా కేటాయించారు. అయితే పోలింగ్ అధికారులు ఇతర సాంకేతిక నిపుణుల మధ్య సమన్వయలోపం కారణంగానే కొన్ని చోట్ల ఈవీఎం మెషీన్లు మొరాయించినట్టుగా ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. అలాగే ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఉదయం 7 గంటల నుంచి ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం 6 గంటలకు ముగిసింది. సాయంత్రం 6 గంటల సమయానికి క్యూలో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఇదిలా ఉండగా సాయంత్రం 5 గంటల సమయానికి ఏపీలో 67.99 శాతం పోలింగ్ నమోదు కాగా 1. శ్రీకాకుళం- 67.48, 2. విజయనగరం- 68.16, 3. పార్వతీపురం మన్యం- 61.18, 4. విశాఖ- 57.42, 5. అల్లూరి సీతారామరాజు- 55.17, 6. అనకాపల్లి- 65.97 శాతం ఓటింగ్ నమోదయినట్టు అధికారులు అంచనా వేశారు.

అర్బన్ ఓటర్లకు కష్టాలు...!

విశాఖ అర్బన్‌లో ఓటర్లు క్యూ లైన్‌లలో గంటల తరబడి నిరీక్షించారు. ఓటెయ్యడానికి వచ్చిన వారంతా ఇదేం ఖర్మరా బాబూ అనుకుంటూ వెనుదిరిగిన ఘటనలు ఉన్నాయి. విశాఖ తూర్పు నియోజక వర్గం ఏయూలోని ఇంజనీరింగ్ మెయిన్ బ్లాక్‌లోని 228 పోలింగ్ బూత్‌లో ఉదయం 11 గంటల వరకూ క్యూ లైన్లు కదిలిన దాఖలాలు లేవు. ఈవీఎం మెషీన్లు మొరాయించిందంటూ గంటల తరబడి పోలింగ్‌ను అధికారులు నిలిపివేశారు. దీంతో 12 గంటల తర్వాతే క్యూ లైన్లు కదలడం మొదలయ్యాయి.

విశాఖ పార్లమెంట్‌లో...!

అర్బన్ ఓటర్లు ఎక్కువగా ఉన్న విశాఖ పార్లమెంట్ పరిధిలో సాయంత్రం 5 గంటలకు 59.39 శాతం పోలింగ్ నమోదయినట్టు అధికార వర్గాలు ప్రకటించాయి. ఈ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలో అత్యధికంగా గ్రామీణ ఓటర్లు ఉండే ఎస్. కోటలో అత్యధికంగా 73.19 శాతం ఓటింగ్ అయ్యింది. విశాఖ దక్షిణలో అత్యల్పంగా 53.31 శాతం ఓటింగ్ నమోదయ్యింది. భీమిలి 60.67%, విశాఖ తూర్పు 60.53%, విశాఖ దక్షిణ 53.31%, విశాఖ ఉత్తర 54.00%, విశాఖ పశ్చిమ..56.40, గాజువాక......58.28 శాతం, పెందుర్తి.......56.50% ఓటింగ్ నమోదయ్యింది.

సాయంత్రం 5 గంటలకందిన సమాచారం మేరకు

| | | |
|---|---|---|
| 1. | శ్రీకాకుళం- | 67.48 |
| 2. | విజయనగరం | - 68.16 |
| 3. | పార్వతీపురం మన్యం | -61.18 |
| 4. | విశాఖ | - 57.42 |
| 5. | అల్లూరి సీతారామరాజు | - 55.17 |
| 6. | అనకాపల్లి | - 65.97 |

## ఉత్తర నియోజకవర్గం 260,261 బూత్ ల వద్ద ఓటర్లకు తప్పని తిప్పలు...



మద్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద గల 260, 261 పోలింగ్ బూత్ లు ఓటర్ల సహనానికి పరీక్ష పెట్టింది. సుమారు 1500 మందికి పైగా ఓటర్లు ఉన్న ఈ పోలింగ్ కేంద్రలలో సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. ఉదయం ఏడు గంటలకు వచ్చిన ఓటర్లు సాయంత్రం 9 అయిన తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలింగ్ బూత్ లో పోలింగ్ సక్రమంగా జరగకపోగా, ఒకవైపు ఈవీఎంలు కొంతసేపు మొరాయించకపోగా, మరోవైపు ఎన్నికల సిబ్బంది అస్తవ్యస్తంగా ఎన్నికల విధులను నిర్వహించడం ఓటర్ల సహనానికి పరీక్ష పెట్టింది. దీంతో ఓటర్లకు ఎన్నికల సిబ్బందికి తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఉదయం వచ్చిన తమకు ఓటు వేయడం ఇంత కష్టంగా ఉంటుంది అంటే అసలు ఓటు వేయడానికే రాకపోదం అని పలువురు అసహనం వ్యక్తం చేశారు. పలువురు ఓటర్లు ఎండ తీవ్రతకు తాళాలేక సొమ్మసిల్లి పడిపోవడంతో పాటు కొంతమంది ఓటర్లు పోలింగ్ కేంద్రం నుంచి ఇళ్లకు వెన్ను తిరిగారు. సమస్య తెలుసుకొని జై భారత్ పార్టీ అధ్యక్షులు మాజీ జెడి లక్ష్మీనారాయణ ఆ సమస్యాత్మక పోలింగ్ బూతులను సందర్శించి అక్కడ ఓటర్లు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిటర్నింగ్ ఆఫీసర్ తో మాట్లాడి సమస్యను చక్కదిద్దాలని సూచించారు. 1500 కు పైగా ఓట్లు ఉన్న ఈ పోలింగ్ కేంద్రలను అతి చిన్న ప్రదేశంలో పెట్టడంతో ఈ సమస్య తలెత్తినట్లు ఓటర్లు చెప్తున్నారు. లక్ష్మీనారాయణ పోలింగ్ కేంద్రంను సందర్శించినప్పుడు ఓటర్లు ఆయనపై కూడా అసహనం వ్యక్తం చేశారు. పోలింగ్ సక్రమంగా జరగడంలేదని పలువురు ఆయనకు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై లక్ష్మీనారాయణ కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో పాటు మరల ఇటువంటి సమస్యలు పోలింగ్ కేంద్రాల వద్ద పునరావృతం కాకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని కోరారు.

## భిన్నమైన తీర్పు..!

(మొదటి పేజీ తరువాయి)

క్యూ లైన్లు గంటల తరబడి నిలచిపోవడం మినహా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోలేదు. రిగ్గింగ్ జరుగుతుందన్న ఊహాగానాలు విశాఖ అర్బన్‌లో అక్కడక్కడా వచ్చినా పోలీసులు వాటిని వెంటనే పరిశీలించి అలాంటి ఘటనలు లేవని నిర్ధారించారు. ఉదయం నుంచీ సాయంత్రం వరకూ పోలింగ్ ప్రశాంతంగానే సాగింది. విశాఖ భీమిలి నియోజక వర్గం పరిధి మధురవాడలో వైసీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ఓటు వేశారు. రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబూరావు సీతమ్మధారలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ గాజువాకలో ఓటింగ్ వేశారు. నర్సీపట్నంలో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఎన్నికల సిబ్బందిపై చిర్రుబుర్రులాడారు.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు తీసుకున్నారు. క్లిష్టతరమైన పోలింగ్ కేంద్రాలు, ప్రాంతాలపై మరింత దృష్టి సారించారు. ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగాన్ని కలెక్టర్ సమష్టిగా నడిపించారు.

పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పరిశీలకులు..!

ఎన్నికల సాధారణ పరిశీలకులు అమిత్ శర్మ, పోలీసు పరిశీలకులు అమిత్ కుమార్, వ్యయ పరిశీలకులు రెంగ రాజన్, ఇతర నియోజకవర్గాల వ్యయ పరిశీలకులు అక్తా జైన్, సౌమ్య పాండే జైన్ సోమవారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. పోలింగ్ తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్ల ద్వారా పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఆయా నియోజకవర్గాల పరిస్థితిని దగ్గరగా పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు తగిన సూచనలు చేశారు.

- పటిష్ట ఏర్పాట్లు చేసిన అధికారులు.. ఉత్సాహం చూపిన ఓటర్లు..!

జిల్లాలో సాధారణ ఓటర్లతో పాటు అధికారులు, రాజకీయ ప్రముఖులు ఉత్సాహం చూపారు. ఉదయం నిర్ణీత సమయానికి మొదలైన పోలింగ్ రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగింది. సాయంత్రం 6.00 గంటలకే పోలింగ్ సమయం ముగిసినప్పటికీ చాలా మంది పోలింగ్ కేంద్రాల బయట క్యూలైన్లలో బారులు తీరారు. దీన్ని గమనించిన అధికారులు తక్షణ చర్యలు తీసుకున్నారు. ఎన్నికల కోడ్ వచ్చిన నాటి నుంచి జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున నిర్వహించిన ఓటర్ చైతన్య కార్యక్రమాలు సత్ఫలితాలను ఇచ్చాయి. సోమవారం ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరారు. గంటల పాటు వేచి ఉండి మరీ.. తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధికార యంత్రాంగం కూడా ఆయా పోలింగ్ కేంద్రాల తగిన ఏర్పాట్లు చేశారు. ఓటర్లు సులభంగా అర్థమయ్యేలా అభ్యర్థుల వివరాలతో కూడిన జాబితాలను గోడలపై అతికించారు. ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి., రెడ్ క్రాస్ లాంటి సంస్థల నుంచి వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియలో వినియోగించి ఓటర్లు సహాయ సహకారాలు అందించేలా చర్యలు తీసుకున్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి నిరంతరం పోలింగ్ ప్రక్రియను పరిశీలించి కలెక్టర్ తీసుకున్న నిర్ణయాలు ఫలించాయి. జిల్లాలో గతం కంటే పోలింగ్ శాతం పెరగడానికి దోహదం చేశాయి. ఉదయం 7.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు సాగిన ప్రక్రియలో పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో 59.39 శాతం పోలింగ్ నమోదయ్యింది. సాయంత్రం 6.00 గంటలకు క్యూ లైన్లలో వేచి ఉన్న ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు ఏర్పాటు చేయటంతో రాత్రి వరకు పోలింగ్ కొనసాగింది.

- ఓటు హక్కు వినియోగించుకున్న అధికార ప్రముఖులు

చినవాల్తేరు కొటక్ సెలెసియన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పీఎస్ నెం.175లో జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఏయూ ఇంగ్లీషు మీడియం స్కూల్ లోని 183వ కేంద్రంలో ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ సతీసమేతంగా ఓటేశారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని పీఎస్ నెం. 210లో తమ ఓటు హక్కును జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా రాజకీయ ప్రముఖులు శ్రీభరత్ మతుకుమిల్లి రామ్ నగర్ పోలింగ్ కేంద్రంలో, జేడీ లక్ష్మీనారాయణ ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో, వంశీకృష్ణ శ్రీనివాస్ శివాజీపాలెం ఏయూ మహిళల క్యాంపస్లో, సీతమ్మధార పీఎస్. 176లో కె.కె. రాజు, శ్రీకృష్ణా విద్యామందిర్లో వాసుపల్లి గణేశ్ కుమార్, పీజీవీఆర్ నాయుడు (గణబాబు) గోపాలపట్నంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## సుడిగాం ,బందలొప్పిలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

సంఘటన స్థలానికి చేరుకొని ఇరువర్గాల నాయకులు కార్యకర్తలకు సద్ది చెప్పి సమస్యను సద్దుపుచ్చారు. సూడిగా విషయానికి వస్తే మండలం ఎంపీపీ శోభ రాణి పోలింగ్ కేంద్రం వద్ద సంచరిస్తూ ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను ఫ్యాన్ గుర్తుకు వేయాలని సూచించడంతో ఆగ్రహానికి లోనైన ఓటర్లు తమకు నచ్చిన వ్యక్తికి ఓటు వేస్తాం తప్ప... నువ్వు ఎవరు తమకు చెప్పడానికని ఆమెతో దురుసుగా మాట్లాడారు. దీంతో అధికార పార్టీ నాయకులు జోక్యం చేసుకొని మూడలవలస గ్రామ ఓటర్ల పై దాడికి దిగారు. పరిస్థితి తీవ్ర రూపం దాల్చకముందు నాయకులు జోకులు చేసుకొని ఇరు వర్గాలకు నచ్చ చెప్పారు. అలాగే బందలుప్పి పోలింగ్ కేంద్రం వద్ద వాలంటీర్లు హడావిడి కనిపించింది. దానికి తోడు అధికార పార్టీకి చెందిన నాయకులు ఆ గ్రామ యాదవులపై దురుసుగా మాట్లాడడంతో ఒక దశలో పరిస్థితి చేయి జారుతుందన్నా అనుమానాలు నెలకొన్న తరుణంలో పోలీసులు జోక్యం చేసుకొని పరిస్థితులు అదుపులోకి తీసుకొచ్చారు. అల్లరి మొక్కలను పోలింగ్ కేంద్రం నుంచి చెదరగొడుతూ బయటకు పంపించారు. తాళ్లబ్రుడి, చలం వలస, బందనొప్పి పోలింగ్ కేంద్రాల్లో అక్కడక్కడ యంత్రాలు స్వల్పంగా మురయించాయి .ఆయా యంత్రాలను అక్కడికక్కడే రూటు ఆఫీసర్లు బాగు చేయడంతో పోలింగ్ యధావిధిగా కొనసాగింది. ఒక దశలో సలాం వలస పోలింగ్ కేంద్రంలో ఈవీఎం మిషన్ నాలుగైదు సార్లు మొరాయించడంతో ఓటర్లు ఎండ తాకిడికి అసహానికి గురై ఎన్నికల సిబ్బందిపై మండిపడ్డారు. ఓటర్లకు ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎండ తీవ్రతలు దృష్టిలో ఉంచుకొని టెంట్లుతో పాటు మంచినీరు సిద్ధంగా ఉంచారు. అలాగే వికలాంగుల కోసం ప్రత్యేక ట్రైసైకిళ్లను ఉంచి వాలంటీర్లను అందుబాటులోకి తెచ్చారు.

చెదురుమదురు సంఘటనలు మినహా అనకాపల్లి జిల్లాలో

## పోలింగ్ ప్రశాంతంగా జరిగింది





(మొదటి పేజీ తరువాయి)

ఉండడంతో సుమారు రాత్రి 11 ,12 గంటల వరకు కూడా పోలింగ్ జరిగే అవకాశాలు ఉన్నాయని జిల్లాలో పలు ప్రాంతాల నుండి వార్తలు వస్తున్నాయి. జిల్లాలో పూర్తిస్థాయి పోలింగ్ శాతం తెలుసుకునేందుకు అర్ధరాత్రి సుమారు సోమవారం అర్ధరాత్రి 12,,1.00 గంటల మధ్య పూర్తి వివరాలు అందరూ ఉన్నాయని అధికారులు అన్నారు.చాలా చోట్ల ఈవీఎంలు మొరాయించడం, ఓటు వేసే వారికి ఈవీఎంపై అవగాహన లేకపోవడం పోలింగ్ సిబ్బందికి సరైన అవగాహన కల్పించకపోవడంతో పోలింగ్ ఆలస్యం అయ్యాయి. పోలింగ్ కేంద్రాలను సందర్శించిన పార్లమెంట్ అసెంబ్లీ లకు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి వివిధ పార్టీల నాయకుల ముందు ఓటింగ్ నెమ్మదిగా జరగడంపై ఓటర్లు అసహనం వ్యక్తం చేశారు.చాలా పోలింగ్ కేంద్రాల్లో తగినంత పోలీస్ బందోబస్తు లేకపోవడంతో క్యూ లైన్లు సరిగా నిర్వహించకపోవడంతో తోపులాటలు జరగడంతో పోలింగ్ నిర్వహణ ఆలస్యానికి కారణం అయింది. కడప జిల్లాలో బిజెపి పార్లమెంట్ అభ్యర్థి సీఎం రమేష్ వైఎస్ఆర్సిపి పార్లమెంట్ అభ్యర్థి బుడి ముత్యాల నాయుడు అనకాపల్లి నియోజకవర్గంలో గల దేవరపల్లి మండలం తారువాలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులు కూడా తమ ఓటు హక్కును వారి వారి నియోజకవర్గాల్లో వినియోగించుకోగా, మాడుగుల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి మాత్రం పెందుర్తి నియోజకవర్గం , పరవాడ మండలం వెన్నెల పాలెం గ్రామంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. పార్లమెంట్ అభ్యర్థులు అసెంబ్లీ అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో ఓటింగ్ సరళని పరిశీలించారు .జిల్లా కలెక్టర్ రవి పటాన్ శెట్టి,ఎస్పీ మురళీకృష్ణ ఎన్నికల నిర్వహణపై పోలింగ్ నిర్వహణపై ఎప్పటికప్పుడు సమీక్ష జరుపుతూ పోలింగ్ శాతం పెరిగేందుకు అవసరమైన చర్యలు తీసుకున్నారు.



## గాంధీ గ్రామంలో ఓటు వేసిన అనంతరం వృద్ధురాలు మృతి



చోడవరం, మే 13 ,మేజర్ న్యూస్ - చోడవరం పట్టణ శివారు గాంధీ గ్రామపంచాయతీ, సిటిజెన్ కాలనీ పోలింగ్ బూత్ 181 లో ఓటు వేసిన వృద్ధురాలు జయవరపు నాగయ్యమ్మ(83) మృతి చెందింది. ఎన్నికల్లో ఓటు వేసేందుకు సోమవారం మధ్యాహ్నం సుమారు నాలుగున్నర గంటల సమయంలో తన ఓటు హక్కు వినియోగించుకుంది. ఓటు వేసిన అనంతరం సొమ్మసిల్లి పడిపోవడంతో అక్కడే ఉన్న వైద్య సిబ్బంది వైద్య సేవ అందించారు. అనంతరం వీల్ చైర్ లో ఇంటికి తీసుకువెళ్లగా ఆమె మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

## ఆరిలోవలో ప్రశాంతంగా పోలింగ్

**- అక్కడక్కడ నాయకులు మధ్య తోపులాట**



ఆరిలోవ, మే 13 (మేజర్ న్యూస్ ) విశాఖ తూర్పు నియోజకవర్గం పరిధిలో గల ఆరిలోవ ప్రాంతంలో సార్వత్రిక ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా ముగిసాయి. ఆరిలోవ ప్రాంతంలో కొన్నిచోట్ల ఈవీఎం లు మొరపెట్టిన ఓటర్లు మాత్రం ఎక్కడికి వెళ్లకుండా చాలా ఓపికగా ఉన్నారు. రాత్రి 8 గంటల పైగా పోలింగ్ బూత్ లో ఓట్లు వేశారు. పదో వార్డు ఆదర్శనగర్ 70 బూతు వద్ద టిడిపి నాయకులు, వైసీపీ నాయకులు మధ్య తోపులాట జరిగింది. పదో వార్డు కార్పొరేటర్ మద్దిల రామలక్ష్మి రాజశేఖర్ అనుచరుడు స్థానిక నాయకులపై దుర్భాషలాడుతూ చేయి చేసుకోవడానికి ప్రయత్నించగా అక్కడ కొంతమంది అడ్డుకున్నారు. అనంతరం పోలింగ్ బూత్ అధికారులు ఇచ్చిన స్లిప్పు లు ద్వారా ప్రతి ఒక్కరు ఓటు వేసి వినియోగించుకున్నారు. ఆరిలోవ ప్రాంతంలో మహిళలు ఎక్కువ శాతం పాల్గొనడంతో ఓటు అధికార పార్టీకి వినియోగించినట్లు పలువురు భావిస్తున్నారు. ఈసారి విశాఖ తూర్పులో ఫ్యాను గాలి వీచే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆ ప్రాంత ప్రజలు పేర్కొన్నారు.

## ఓటుహక్కును వినియోగించుకున్న ప్రముఖులు

(మొదటి పేజీ తరువాయి)

సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నపిల్లల సంరక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల కోసం వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల్లోకి చేరుకోవడానికి ర్యాంపులు కూడా ఉండటంతో దివ్యాంగులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందీ కలగలేదు. అంధులకోసం అభ్యర్థుల జాబితాలను బ్రెయిలీ లిపిలో పోలింగ్ కేంద్రాలవద్ద అందుబాటులో ఉంచారు. జిల్లాలోని మొత్తం 11 మోడల్ పోలింగ్ కేంద్రాల్లో మరిన్ని అదనపు హంగులు ఏర్పాటు చేశారు.

**కంట్రోల్ రూమ్ నుంచి కలెక్టర్ నాగలక్ష్మి పర్యవేక్షణ**

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి కలెక్టరేట్‌లోని ఎన్నికల కంట్రోల్ రూము నుంచి పోలింగ్ ప్రక్రియను రోజంతా పర్యవేక్షించారు. ఆమె ఉదయం 4.30 గంటలకే కంట్రోల్ రూమ్ చేరుకున్నారు. అప్పటినుంచి వెబ్ కాస్టింగ్ ద్వారా, ఆర్‌ఓ ల ద్వారా పోలింగ్ బూత్‌ల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వచ్చారు. అవసరమైన ఆదేశాలను జారీ చేసి పోలింగ్ సిబ్బందిని ముందుకు నడిపించారు. ఉదయం 5.45 గంటలకల్లా మాక్ పోల్ పూర్తి చేసేవిధంగా పోలింగ్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. ఈవిఎంల్లో సమస్యలు తలెత్తిన చోట, వెంటనే సంబంధిత అధికారులను హెచ్చరించి, వాటిని సరిచేసి, పోలింగ్ కొనసాగే విధంగా చర్యలు తీసుకున్నారు. సమస్యాత్మక ప్రాంతాలపై మరింత దృష్టి సారించారు. ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికార యంత్రాంగాన్నికలెక్టర్ నడిపించారు.

**విస్తృతంగా పర్యటించిన ఎన్నికల పరిశీలకులు**

ఎన్నికల సాధారణ పరిశీలకులు హనీష్ చాబ్రా, తలాత్ పర్వేజ్ ఇక్బాల్ రోహెల్లా సోమవారం జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. పోలింగ్ తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. మైక్రో అబ్జర్వర్ల ద్వారా పోలింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. పోలీసు పరిశీలకులు సచింద్ర పటేల్, జిల్లా వ్యయ పరిశీలకులు ప్రభాకర్ ప్రకాష్ రంజన్, ఆనంద్ కుమార్, ఆకాష్ దీప్ కూడా జిల్లాలో పర్యటించి, పోలింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.

ఓటుహక్కు వినియోగించుకున్న ప్రముఖులు

జిల్లాలో పలువురు ప్రముఖులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి స్థానిక కణపాకవద్దనున్న పోలింగ్ కేంద్రంలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఆమె స్వయంగా క్యూలైన్లో వేచిఉండి, తమ వంతు వచ్చాక ఓటు వేశారు. అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్ కూడా ఇదే పోలింగ్ కేంద్రంలో తన ఓటుహక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎస్పి దీపిక తోటపాలెంలోని పోలింగ్ కేంద్రంలో ఓటువేశారు. విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ, మాజీ ఎంపి బొత్స ఝాన్సీలక్ష్మి కుటుంబ సమేతంగా, ఎంఆర్ కళాశాలలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. మాజీ కేంద్రమంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి కంటోన్మెంటు సెయింట్ మేరీస్ పాఠశాలలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు చీపురుపల్లి బాలికల గురుకుల పాఠశాలలో ఓటు వేశారు. డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి జొన్నగుడ్డి పాఠశాలలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎంపి బెల్లాన చంద్రశేఖర్ కుటుంబ సమేతంగా చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు

## చోడవరంలో ప్రశాంతంగా ఎన్నికలు

చోడవరం, మే 13, మేజర్ న్యూస్- చోడవరంలో సోమవారం జరిగిన సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం 7 గంటల నుండి తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఓటర్లు పెద్ద ఎత్తున బారులు తీరారు. స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తన ఓటును అంబేరుపురం అంబేద్కర్ కాలనీలో వినియోగించుకోగా, మాజీ ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఓటు హక్కు వినియోగించుకున్నారు. కాగా ఎన్నికలలో ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఇరు పార్టీలు గ్రామీణ ప్రాంతాలలో ఓటుకు వెయ్యి రూపాయలు చొప్పున, చోడవరం పట్టణంలో 2 వేల రూపాయల చొప్పున పోటాపోటీగా ఇంటికి పంపిణీ చేశారు. దీంతో ఒకే ఇంట్లో ఓటర్లు రెండుగా చీలిపోవడంతో అధికార వైసిపి, టిడిపి మధ్య పోరు రసవత్తరంగా మారింది. రాత్రి 9 గంటల సమయానికి 74 .85 శాతం పోలింగ్ నమోదయింది.



## ఓటు హక్కు వినియోగించుకున్న

# జిల్లా కలెక్టర్ విజయ సునీత



పాడేరు, మే 13, మేజర్ న్యూస్: జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత తన ఓటు హక్కును పాడేరులో వినియోగించుకున్నారు. కలెక్టర్ బంగ్లాకు సమీపంలో ఉన్న శ్రీకృష్ణాపురం గిరిజన సంక్షేమ ప్రభుత్వ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయము 07.00 గంటలకే పోలింగ్ కేంద్రానికి చేరుకొని పోలింగ్ సరళిని పరిశీలించిన కలెక్టర్ అనంతరం తన ఓటు హక్కునువినియోగించుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధం అని ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ వారి ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకొని ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని, సిబ్బంది విధులను పర్యవేక్షించారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జేసి



పాడేరు,మే 13,మేజర్ న్యూస్:పాడేరు రిటర్నింగ్ అధికారి జేసి భావన వసిష్ట్ జీ. మాడుగుల మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సందర్శించి నియోజకవర్గంలో పోలింగ్ సరళిని పరిశీలించారు. జీ. మాడుగుల మండలం సెక్టార్ 42లో గల 234, 236, 238, 240, 243, 244, 245 నంబర్లు గల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ సరళిని పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జేసిమాట్లాడుతూ... ఓటర్లకు పలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించామని ఓటు హక్కు వినియోగంపై చైతన్య పరిచామని ఓటర్లు అందరూ ఓటు హక్కును వినియోగించి కనీసం 85 శాతం పోలింగ్ జరిగేందుకు సహకరించాలని కోరారు.

## మండలంలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు.



డుంబ్రిగుడ మే 13 మేజర్ న్యూస్:- సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మండలంలో సోమవారం జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరిగింది. పోలింగ్ ప్రారంభమైన కేంద్రాల్లో అక్కడక్కడ కొద్దిసేపు ప్రారంభంలో ఈవీఎంలు కొంతసేపు మొరాయించినప్పటికీ ఆ తర్వాత యధావిధిగా పోలింగ్ నమోదు కార్యక్రమం జరిగింది. మండల కేంద్రంలోని 175 వ, పోలింగ్ కేంద్రంలో ప్రారంభంలో కొద్దిసేపు ఎమ్మెల్యే అభ్యర్థి ఈవీఎం మొరాయించి ఆ తర్వాత యధావిధిగా కొనసాగింది. మండల వ్యాప్తంగా 18 పంచాయతీలు ఉండగా 48 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరిగింది.ఉదయం 6 గంటల నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు బారులు తీరారు. మధ్యాహ్నం అధికంగా ఉండటంతో బార్లు తిరిగిన ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. చంటి పిల్లలను చంకలో ఎత్తుకొని మహిళ ఓటర్లు ఓటు వేసేందుకు పాల్గొన్నారు. నూతన ఓటును పొందిన గిరి యువత ఉత్సాహంగా ఓటు వేసేందుకు పాల్గొన్నారు. సాయంత్రం నాలుగు గంటలకు పోలింగ్ ప్రక్రియ ముగియాల్సి ఉన్నప్పటికీ ఆ సమయానికి ఓటర్లు బార్లు తీరు ఉండడంతో సాయంత్రం వరకు ఓట్లు నమోదు ప్రక్రియను ఎన్నికల సిబ్బంది చేపట్టారు.

### ఓటుహక్కువినియోగించుకున్న

## మాజీ మంత్రి కిడారి. శ్రావణ్ కుమార్



పాడేరు, మే 13,మేజర్ న్యూస్: డా. బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి. శ్రావణ్ కుమార్ తో పాటు తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ లిగాల్ సెల్ అధ్యక్షులు మోహన్ కృష్ణ (అడ్వకేట్ ),టిడిపి డివిజన్ నాయకులు, దారేల సర్పంచ్ పాంగి. పాండురంగస్వామి, తేదేపా యువ నాయకులు కిల్లో. సిద్ధార్థ,గడుతుల . మురళి లు తమ అమూల్యమైన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న పిడబ్ల్యుడి ఓటర్లు



పాడేరు: మే 13,మేజర్ న్యూస్:జిల్లాలో వివిధ ప్రాంతాలలో పలువురు పిడబ్ల్యుడి ఓటర్లు ఉత్సాహంగా ఓటింగులో పాల్గొన్నారు. పెదబయలు మండలం గొమంగి పోలింగ్ కేంద్రములో విభిన్న ప్రతిభావంతుడైన ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే విధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 278వ పోలింగ్ కేంద్రములో కొట్టగుల్లి మహేష్ బాబు అనే 23 సంవత్సరముల పిడబ్ల్యుడి ఓటరు తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఓటు హక్కును వినియోగించుకున్న

# జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ, అదనపు కమిషనర్ కె . ఎస్ విశ్వనాథన్



విశాఖపట్నం ,మే 13: రాష్ట్రంలో జరుగుచున్న పార్లమెంటు, అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలకు సంబంధించి, విశాఖపట్నం అసెంబ్లీ తూర్పు నియోజకవర్గంలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయం లో గల 210 వ పోలింగ్ బూత్ నందు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తన కుటుంబ సభ్యులతో మరియు ఆంధ్ర యూనివర్సిటీ హైస్కూల్ లో గల 183 వ పోలింగ్ బూత్ నందు జీవీఎంసీ అదనపు కమీషనర్ కె . ఎస్.విశ్వనాథన్ వారి సతీమణితో కలిసి సోమవారం వారి వారి ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# భీమిలి లో ప్రశాంతంగా పోలింగ్

భీమునిపట్నం, మే 13, మేజర్ న్యూస్ : భీమిలిలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఓటు వేసేందుకు గంటల గంటలు వీక్షించారు తప్ప వెనక్కి వెళ్ళలేదు. మండుటెండలో ఓటరు లు ఎంతో క్రమ శిక్షణ లో లైన్లో నిలబడి చిన్న తోపులాట సంఘటన లేకుండా భీమిలి జీవీఎంసీ, మండలం లో ఓటింగ్ జరిగింది. ఓటర్లు ఎంతో చైతన్యంతో ఓటు వేయాలని పట్టుదల భారీ పోలింగ్ అధికార ప్రభుత్వానికి అనుకూలమా, రాజకీయ పరిశీలకులు తలలు పట్టుకుంటున్నారు. వేసవికాలం కావడంతో ఉదయం 6 గంటలకు ఓటర్ లో పోలింగ్ బూత్ ల వద్ద క్యూలు కట్టారు. ఉదయం ఓటింగ్ భారీగా జరిగింది. మధ్యాహ్నం ఎండకు కాస్త తగిన నాలుగు గంటలకు ఓటరులు భారీగా వచ్చారు. భీమిలి, పద్మనాభం ప్రాంతాలలో వర్షంతో విద్యుత్తు అంతరం ఏర్పడి చాలా పోలింగ్ బూతుల్లో పోలింగ్ నిలిచిపోయింది. రాత్రి 7 గంటలకు చాలా పోలింగ్ బూత్ లో పోలింగ్ నిలిచిపోయింది. రాత్రి 7 గంటలకు చాలా పోలింగ్ బూతులో 400 వరకు



ఓటరులు ఓటు కోసం క్యూలో నిలబడ్డారు. ఎన్నికల అధికారులు జనరేటర్ ,ఇన్వెర్టర్ ఏర్పాటు చేసుకోలేదు. పోలింగ్ బూత్ లో ఓటర్ తడిసి ఎంతో ఓపిగ్గా నిలిచి ఉన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు




జి.మాడుగుల,మ 13 మజర న్యూస .మండలంలో సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా సోమవారం ముగిసింది. మండలంలో కొన్నిచోట్ల ఓటింగ్ యంత్రాలు మొరాయించడంతో సుమారు అరగంట నుండి గంటన్నర ఆలస్యంగా మొదలైంది. అయితే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని పోలింగ్ కేంద్రాల వద్ద నీడ తాగునీరు మరుగుదొడ్లు వంటి సదుపాయాలు కల్పించాలని ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ పలు పోలింగ్ చేయగల వద్ద వాటిని ఏర్పాటు చేయకపోవడంతో ఓటర్లకు తిప్పలు తప్పలేదు. ఓటింగ్ కోసం వచ్చిన ప్రజలకు కనీసం మంచినీరు సౌకర్యం కూడా కల్పించకపోవడం వల్ల ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎన్నికల కేంద్రంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని బీ ఎల్ ఓ లకు స్పష్టమైన ఆదేశాలు

### ఓటర్లకు తప్పని తిప్పలు.

ఇచ్చినప్పటికీ కొన్నిచోట్ల ఎన్నికల కమిషన్ ఆదేశాలు చేసి ఓటర్ల సహనానికి పరీక్ష పెట్టారు. ఓటింగ్ కేంద్రాల్లో ఓటు వేయడానికి వచ్చిన ప్రజల ఓట్లు గల్లంతవ్వడంతో కంగుతినారు ఆదివాసి ప్రాంతంలో ఓటు గల్లంతవ్వడం ఓటు హక్కు వయసుగల వాళ్ళు ఎంతమంది ఉన్నారో కూడా అధికారులకు స్పష్టత లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఓటర్ల జాబితా పదేపదే సవరణ చేస్తూ చేర్పులు మార్పులు చేయడం వలన తమ ఓట్లు కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు మండలంలో ఓటింగ్ శాతం పెంచాలని ఉద్దేశంతో ఏర్పాటు చేసిన నూతన పోలింగ్ స్టేషన్లను వినియోగించుకోలేదు గత ఎన్నికల్లో మాదిరిగానే అధికారులకు అనువైన ప్రదేశం లోనే పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు మండలంలో అత్యంత మారుమూల ప్రాంతమైన కిల్లం కోట గ్రామంలో ఏర్పాటు చేయాల్సిన పోలింగ్ స్టేషన్ అదే పంచాయతీ చెందిన రాసవీధి గ్రామంలో ఏర్పాటు చేయగా లువ్వా సింగి పంచాయతీ అలగంలో ఏర్పాటు చేయాల్సిన పోలింగ్ కేంద్రం లువ్వా సింగి పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేయడం చర్చంసనీయమయ్యింది.ఎన్నికల సమయంలో మండలంలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా తోపాటు ప్రత్యేకతలను పంపించి ఎన్నికల సజావుగా జరిగేందుకు కృషి చేశారు. ఏది ఏమైనాప్పటికీ ఏది ఏమైనప్పటికీ మండలం మండలంలో ఎన్నికలు ప్రశతంగా ప్రశాంతంగా ముగియడంతో అన్నివర్గాల వారు ఊపిరి పీల్చుకున్నా రు

# దేవరాపల్లిలో ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల పోలింగ్

**- ఓటు హక్కును వినియోగించుకున్న డిప్యూటీ సీఎం, ఎంపీ అభ్యర్థి బూడి**

**- ఓటింగ్ సరళని పరిశీలించిన అభ్యర్థులు**

**- నాగయ్యపేటలో రాత్రి 9 వరకు కొనసాగిన పోలింగ్**

దేవరాపల్లి , మే 13 మేజర్ న్యూస్ : ఉత్కంఠ పరిస్థితులను నడుమ సార్వత్రిక ఎన్నికల పోలింగ్ మండలంలో సోమవారం ప్రశాంతంగా ముగిసింది. పలుచోట్ల ఎన్నికల సమయం ముగిసిన ఓటర్లు బారులు తీరి ఉండడంతో పోలింగ్ నిర్వహణ జరుగుతుంది. పలు గ్రామాల్లో స్వల్ప ఘర్షణలు మినహా ప్రశాంతంగా ఎన్నికల పోలింగ్ ముగియడంతో పోలింగ్ సిబ్బందితో పాటు అధికార యంత్రాంగం ఊపిరి పీల్చుకుంది. ఉదయం 7 గంటల నుంచి ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆసక్తి చూపారు.వృద్ధులు, దివ్యాంగులు,యువత తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు తరలివచ్చారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నిర్వహించిన 127 బూత్ లో ఈవీఎం పనిచేయకపోవడంతో సుమారు గంటన్నర సేపు అక్కడ పోలింగ్ నిలిచిపోయింది.తర్వాత టెక్నికల్ సిబ్బంది ఈవీఎంను వినియోగంలోకి తీసుకురావడంతో పోలింగ్ జరిగింది. ఇక్కడ కొన్నిసార్లు ఈవీఎం మొరాయించడంతో పోలింగ్ సిబ్బంది,ఓటర్లు పలు అవస్థలు పడ్డారు. అలాగే 129, నాగయ్యపేటలోని 142 బూత్ లలో ఓటింగ్ మందకోడిగా సాగింది.డిప్యూటీ సీఎం,వైసిపి అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి బూడి ముత్యాల



నాయుడు తన స్వగ్రామం తారువలోను మాడుగుల వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఈర్లే అనురాధ కె. కోటపాడు మండలంలోని సూరెడ్డిపాలెంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. మాజీ ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు దంపతులు దేవరాపల్లిలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనకాపల్లి పార్లమెంట్ కూటమి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్, మాడుగుల కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి దేవరాపల్లిలో జరుగుతున్న ఓటింగ్ సరళని పరిశీలించారు. మండలంలోని దాదాపు అన్ని గ్రామాలలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసింది. పలు గ్రామాలలో పోలింగ్ సమయం ముగిసినప్పటికీ ఓటర్లు బార్లు తీరి ఉండడంతో పోలింగ్ కొనసాగించారు.అదే సమయంలో వర్షం కురవడంతో ఓటర్లు ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా మాజీ జడ్పిటిసి గాలి వరలక్ష్మి, రవికుమార్ దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# సీబిఎస్ఈ ఫలితాలలో శ్రీచైతన్య విజయభేరి




విశాఖపట్నం మేజర్ న్యూస్, :సోమవారం విడుదలైన 10వ తరగతి సీబీఎస్ఈ 2024 ఫలితాలలో శ్రీచైతన్య స్కూల్, టెక్నో విద్యార్థులు అత్యధిక మార్కులతో అద్భుత విజయాన్ని సాధించారన్నారని మీడియా ప్రతినిధి తెలిపారు.ఒక్క విశాఖపట్నం సిటీ నుండే 493 మార్కులతో చరిత్ర తిరగరాశారన్నారు వి.హర్ష వర్ధన్ అనే విద్యార్థి 500 గాను 493 మార్కులు సాధించారని 485 కి పైగా 5గురు విద్యార్థులు, 480 కి పైగా 13 గురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించరన్నారఅంతేకాక 95 మంది విద్యార్థులు 450 కి పైగా మార్కులు, 274 మంది విద్యార్థులు 400 కి పైగా మార్కులు సాధించి రికార్డు సాధించడం నిజంగా గర్వకారణంగా ఉందని శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్.- ఎమ్.వి. సురేష్ తెలిపారుఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్స్, ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్.- ఎమ్.వి.సురేష్, రీజనల్ ఇన్ఛార్జెస్-ఆలీ, రమణ, ప్రసాద్, అకడమిక్ కోఆర్డినేటర్స్ రాజేష్, అర్జున్ అలాగే ప్రిన్సిపాల్స్ సూర్యనారాయణ, నాగేశ్వరరావు, శ్రీలక్ష్మి, రవికిరణ్ మరియు అకడమిక్ డీన్లు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారుఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీమ మాట్లాడుతూ... ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధించడానికి మా స్కూల్ ప్రోగ్రాములు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు మా విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల ప్రోత్సాహం ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా 2023 సంవత్సరంలో %××ు-జీజుజు పీూ×చీ, ాణవాూచీజజుణ, చీజుజు% ఫస్ట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులు మా శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులేనని ఆమె మరోసారి గుర్తుచేసుకున్నారు.

## పోలింగ్ సరళిని పర్యవేక్షిస్తున్న కేకే రాజు



అక్కయ్యపాలెం మే 13 మేజర్ న్యూస్ విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధిలో గల పలు పోలింగ్ బూత్ లను సందర్శించి పోలింగ్ సరళిని పరిశీలిస్తున్న వశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు.: విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి 45వార్డు తాటిచెట్లపాలెం సమీపంలో పోలింగ్ బూత్ నెంబర్ 60, 61 లో పోలింగ్ చాలా నెమ్మదిగా జరుగుచున్నది.

### ఓటు హక్కు వినియోగించుకున్న విశాఖ జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ, సోషల్ మీడియా కన్వీనర్ నీలి ఉదయ్..

మర్రిపాలెం, మేజర్ న్యూస్: విశాఖ జిల్లా విద్యార్థి విభాగం జనరల్ సెక్రటరీ నీలి ఉదయ్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు హక్కు అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.



## జిల్లా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని తనిఖీ చేసిన సాధారణ పరిశీలకులు



పాడేరు,మే 13,మేజర్ న్యూస్:సాధారణ పరిశీలకులు కె. వివేకానందన్ జిల్లా కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఆ కేంద్రములో విధులు నిర్వహిస్తున్న వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు, పెయిడ్ న్యూస్, సోషల్ మీడియాలో ఫేక్ న్యూస్ తదితర అంశాల పై ఆరా తీశారు. అదేవిధంగా బోర్డర్ చెక్ పోస్టుల వెబ్ కాస్టింగ్, టివి చానళ్ళను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. పద్మావతి, నోడల్ అధికారులు పి. గోవిందరాజులు, పి. రాములు, రమేష్ కుమార్ రావు, రామకృష్ణ, ఎల్.బి. వెంకట రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న మేయర్ దంపతులు



విశాఖపట్నం: విశాఖ ప్రథమ పౌరురాలు మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, శ్రీనివాస్ దంపతులు సోమవారం తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఆరిలోవలోని తోటగరువు హైస్కూల్లో బూత్ నంబర్ 52లో తమ కుమారుడు దునీష్తో కలిసి మేయర్ కుటుంబం ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన ఓటుహక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

## పద్మనాభం మండలంలో ప్రశాంతంగా సార్వత్రిక ఎన్నికల పోలింగ్



పద్మనాభం, మే13,మేజర్ న్యూస్: పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో సోమవారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. తీవ్రమైన ఎండలు ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు సమాచారం ఇవ్వడంతో ఓటర్లు ఉదయం ఆరు గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తిన బారులు తీరారు. సాయంత్రం ఐదు గంటలకు సుమారు 68 శాతం పోలింగ్ అయిందని అధికారులు చెప్పారు. అయితే సాయంత్రం పోలింగ్ సమయం ముగిసే సరికి సాయింత్రం ఆరు గంటలకు ప్రతి గ్రామంలోను పోలింగ్ కేంద్రాలలో సుమారు మూడు వందల నుండి ఐదు వందల మంది ఓటర్లు ఉండిపోయారు. అయితే ఎన్నికల అధికారులు అవగాహన లోపంతో పోలింగ్ మందకొడిగా సాగడంతో తాము ఇబ్బందులు పడినట్లు ఓటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే పాండ్రంగి గ్రామంలో మాజీ ఎమ్మెల్యే అప్పలనర్సింహరాజు, మద్దిగ్రామంలో ఎంపీపీ కె.రాంబాబు,రెడ్డిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఎస్.గిరిబాబు, కోరాడలో వైసీపీ అధ్యక్షుడు లక్ష్మణరావు, తాళ్లవలసలో టీడీపీ అధ్యక్షుడు రమణ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అయితే సాయంత్రం ఉరుములు,మెరుపులతో కురిసిన వర్షం వల్ల కరెంటు పోవడంతో రాత్రి పదిగంటల వరకు పోలింగ్ కొనసాగింది.

## పరవాడ మండలంలో పోలింగ్ బూత్‌ల వద్ద ఓటర్లకు తప్పని తిప్పలు



పరవాడ మే 13,మేజర్ న్యూస్: పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో గల పోలింగ్ బూత్ లు ఓటర్ల సహనానికి పరీక్ష పెట్టాయి. సుమారు 1200 మందికి పైగా ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రలలో సరైన సౌకర్యాలు కల్పించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. కొన్నిచోట్ల పోలింగ్ మందకొడిగా కొనసాగడంతో భారీగా లైన్లో గంటలకొద్దీ ఓటర్ లు నిలబడి ఓటర్లు రాత్రి 9 అయిన తమ ఓటు హక్కును వినియోగించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలింగ్ బూత్ లో పోలింగ్ సక్రమంగా జరగకపోగా, ఒకవైపు ఈవిఎంలు కొంతసేపు మొరాయించ గా, మరోవైపు ఎన్నికల సిబ్బంది అస్తవ్యస్తంగా ఎన్నికల విధులను నిర్వహించడం ఓటర్ల సహనానికి పరీక్ష పెట్టింది. దీంతో ఓటర్లకు ఎన్నికల సిబ్బందికి తీవ్ర వాగ్వివాదం జరిగింది. ఉదయం వచ్చిన తమకు ఓటు వేయడం ఇంత కష్టంగా ఉంటుంది అంటే అసలు ఓటు వేయడానికే రాకపోదం అని పలువురు అసహనం వ్యక్తం చేశారు. 1200 కు పైగా ఓట్లు ఉన్న పోలింగ్ కేంద్రలను అతి చిన్న ప్రదేశంలో పెట్టడంతో ఈ సమస్య తలెత్తినట్లు ఓటర్లు చెప్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థులు పోలింగ్ కేంద్రాలను సందర్శించినప్పుడు వారిపై ఓటర్లు తమ ఓటు వేయడానికి గంటల కొలది నిలబడ్డామని అసహనం వ్యక్తం చేశారు. పోలింగ్ సక్రమంగా జరగడంలేదని పలువురు వారికి ఫిర్యాదు చేశారు. పరవాడ మండలంలో పోలింగ్ కేంద్రాలను జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు వైఎస్ఆర్సిపి అభ్యర్థి అదీప్ రాజ్ తదితరులు సందర్శించారు ఓటింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు.

## భీమిలి లో ప్రశాంతంగా పోలింగ్

భీమునిపట్నం, మే 13, మేజర్ న్యూస్ : భీమిలిలో ప్రశాంతంగా పోలింగ్ జరిగింది. ఓటు వేసేందుకు గంటల గంటలు వీక్షించారు తప్ప వెనక్కి వెళ్ళలేదు. మండుటెండలో ఓటరు లు ఎంతో క్రమ శిక్షణ లో లైన్లో నిలబడి చిన్న తోపులాట సంఘటన లేకుండా భీమిలి జీవీఎంసీ, మండలం లో ఓటింగ్ జరిగింది. ఓటర్లు ఎంతో చైతన్యంతో ఓటు వేయాలని పట్టుదల భారీ పోలింగ్ అధికార ప్రభుత్వానికి అనుకూలమా, రాజకీయ పరిశీలకులు తలలు పట్టుకుంటున్నారు. వేసవికాలం కావడంతో ఉదయం 6 గంటలకు ఓటర్ లో పోలింగ్ బూత్ ల వద్ద క్యూలు కట్టారు. ఉదయం ఓటింగ్ భారీగా జరిగింది. మధ్యాహ్నం ఎండకు కాస్త తగిన నాలుగు గంటలకు ఓటరులు భారీగా వచ్చారు. భీమిలి, పద్మనాభం ప్రాంతాలలో వర్షంతో విద్యుత్తు అంతరం ఏర్పడి చాలా పోలింగ్ బూతుల్లో పోలింగ్ నిలిచిపోయింది. రాత్రి 7 గంటలకు చాలా పోలింగ్ బూత్ లో పోలింగ్ నిలిచిపోయింది. రాత్రి 7 గంటలకు చాలా పోలింగ్ బూతులో 400 వరకు ఓటరులు ఓటు కోసం క్యూలో నిలబడ్డారు. ఎన్నికల అధికారులు జనరేటర్ ,ఇన్వెర్టర్ ఏర్పాటు చేసుకోలేదు. పోలింగ్ బూత్ లో ఓటర్ తడిసి ఎంతో ఓపిగ్గా నిలిచి ఉన్నారు.

## మెళియాపుట్టిలో ఓటు వేసిన శతాధిక వృద్ధురాలు



**మెళియాపుట్టి, మే 13, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని సిరియాఖండి గ్రామ పంచాయతీ పరిధిలో గల సుందరాడ గ్రామానికి చెందిన ఆజాంపుర యంకమ్మ (102) అనే శతాధిక వృద్ధురాలు సోమవారం ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఆమె ఓటు హక్కు వినియోగం పై ప్రజాస్వామ్య వాదులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. భారతీయ పౌరులకు ఓటుహక్కు వినియోగం పై ఆదర్శంగా నిలిచిందని పలువురు కొనియాడారు.

## నెల్లిమర్ల నియోజకవర్గంలో 69.49 శాతం ఓట్ల హక్కు వినియోగం

### ఇంకా కొనసాగుతున్న ఎన్నికల ప్రక్రియ

**పూసపాటిరేగ, మే 13, మేజర్‌న్యూస్:** నెల్లిమర్ల నియోజకవర్గం లో చిన్నపాటి చెదురు మధురు మినహా ఎన్నికలు ప్రశాంతంగా సోమవారం జరిగాయి. కొన్నిచోట్ల ఈవీయంల మొరాయించడంతో ఎన్నికల ప్రక్రియ నియోజకవర్గంలో కొన్నిచోట్ల చీకటి పడినప్పటికీ ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. సాయంత్రం 6 గంటలకు పూర్తి కావాల్సిన ఎన్నికల ప్రక్రియ పూసపాటిరేగ, చౌడువాడ, కొవ్వాడ వంటి పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. సాయంత్రం 6 గంటలకు నియోజకవర్గం మొత్తం మీద 69.49 శాతం రికార్డ్ స్థాయిలో ఎన్నికల ఓటింగ్ సరళి పెరగగా ఇంకా నియోజకవర్గంలోనూ పలుచోట్ల పోలింగ్ బూత్లలో ఓటింగ్ ప్రక్రియ కొనసాగుతుండడంతో 72 నుంచి 75% వరకు పెరగవచ్చునని అధికారులు అంచనాలు వేస్తున్నారు. సాయంత్రం 6 దాటాక ఓటర్లు బారులు తీరి ఉండడంతో క్యూలైన్లలో ఉన్న వారందరికీ స్లిప్పులు ఇచ్చి పోలీస్ బందోబస్తు నడుమ అధికారులు ఎన్నికల ప్రక్రియను కొనసాగిస్తున్నారు.

## గిరిజన గ్రామాల్లో పెరిగిన ఓటింగ్

### పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరిన గిరిజనులు



**పార్వతిపురం రూరల్, మే 13, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో జరిగిన ఓటింగ్లో గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు. పరలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా గిరి పుత్రులు ఆ యా పోలింగ్ కేంద్రాలకు ఉదయం నుంచి తరలివచ్చి ఓటు వేశారు. ఎండను సైతం లెక్కచేయకుండా పెద్ద సంఖ్యలో హాజరై ఓటును వినియోగించుకున్నారు. సోమవారం ఉదయం నుంచి మండలంలోని ప్రధానమైన గిరిజన గ్రామాలైన లోక్సేలా, గోచక్క, బుధవాడ, తుంకి, కి వెలగవలస తదితర పంచాయతీలో అత్యధికంగా గిరిజనుల ఓటర్లు ఉన్నారు. వీరందరూ ఆయా కేంద్రాలకు తరలివచ్చి ఓట్లు వేశారు. పురుషులకు దీటుగా మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓటు హక్కును వినియోగించుకోవడం పలువును ఆశ్చర్యానికి గురిచేసింది. ఏది ఏమైనా ఈసారి ఓటింగ్ శాతం గణనీయంగా పెరిగిందని చెప్పాలి.

## 90 సంవత్సరాల పైబడిన వృద్దురాలు తన ఓటును కుమారులు సహాయంతో వినియోగం

### ట్రై సైకిల్ ఉపయోగించుకొని ఓటు హక్కును వినియోగించుకున్న వృద్దురాలు




**జలుమూరు, మే 13, మేజర్‌న్యూస్:** జలుమూరు మండలం అక్కురాడ గ్రామ పంచాయతీ బూత్ నెంబర్ 26 లో 90 సంవత్సరాల పైబడిన వృద్దురాలు కుంచి ఎండమ్మ తమ కుమారులు సహాయంతో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలు కమిషన్ ఏర్పాటు చేసిన వీల్ చైర్ ఎంతో ఉపయోగ పడింది అని ఎండమ్మ కుమారులు కుంచి. కామయ్య, చిన్నారావులు హర్షం వ్యక్తం చేసారు. తన ఓటును ఉపయోగించుకొనేందుకు వచ్చిన ఆమెను ఎన్నికల సిబ్బంది అభినందించారు. భారత్ ఎన్నికలు సంఘం ఏర్పాట్లును ప్రతి పౌరులు సద్వినియోగం చేసుకోవాలి అని ఎండమ్మ కుమారులు స్థానికులుకు తెలిపారు.

## ఎల్‌కోటలో ఈదురుగాలుల బీభత్సం ఓటీన్గ్‌కి అంతరాయం

**లక్కవరపుకోట, మే 13, మేజర్‌న్యూస్:** మండలంలో సాయంత్రం ఏడు గంటల ప్రాంతము లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది దీనితో పలు పోలింగ్ కేంద్రాలలో ఆరు గంటల తరువాత కూడా ఓటర్లు ఓటు వేసేందుకు మిగిలి పోవడం తో వర్షానికి తడిచి పోవడం అలాగే విద్యుత్ అంతరాయం కారణంగా కొద్దీ పాటి అంతరాయం ఏర్పడింది చివరకు జనరేటర్ ద్వారా విద్యుత్ ఇవ్వడం అలాగే వర్షం తగ్గుముఖం పట్టడంతో ఓటింగ్ ప్రారంభించారు.

## ఈవీఎంల మొరాయించడంతో ఓటర్ల అగచాట్లు



**పూసపాటిరేగ,** పూసపాటిరేగ మండలంలో ఓటర్లు ఓట్లు వేసే ఈవీఎం లు మొ రాయించడంతో అధికార సిబ్బందికి తలనొప్పిగా మా రింది. మండలంలోని పూసపా కిరేగతోపాటు గుం పా, కుమిలి, తాళ్ల పేట, కొవ్వాడ వంటి గ్రామాల్లో ఉన్న పోలింగ్ బూత్లలో ఈవీఎంల మొరాయించడంతో ఓటర్ల నమోదు ప్రక్రియ ఆలస్యంగా ప్రారంభమైంది. మండల కేంద్రమైన పూసపాటిరేగలో 95వ పోలింగ్ బూత్ లో ఉదయం నుంచే ఓటర్లు బారులు తీరడంతో ఓటర్లు పోలింగ్ బూత్ లోకి దూసుకు రావడంతో ఎన్నికల సిబ్బంది చేతులెత్తేశారు. 2 గంటలపాటు ఓటర్ల నమోదు ప్రక్రియ నిలిచిపోవడంతో పరిస్థితిని గమనించిన ఎస్సై సన్యాస నాయుడు క్యాటర్లను అదుపు చేసి ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు చేపట్టారు. దీనితో పూసపాటిరేగ 95వ పోలింగ్ బూత్ లో సాయంత్రం 6 గంటల సమయం అయ్యేసరికి సగభాగమే కావడంతో మిగిలిన 400 ఓటర్లు క్యూలో ఉండగా వారందరికీ స్లిప్పులను ఇచ్చి ఎన్నికల ప్రక్రియను కొనసాగిస్తున్నారు. అలాగే కొవ్వాడలో కూడా ఈవీఎం ఆలస్యంగా పనిచేయడంతో గంట వ్యవధిలో 50కి మించి ఓటర్ నమోదు కాకపోవడంతో ఓటర్లు పలు అవస్థలు పడ్డారు. ఎండవేడుకుని సైతం లెక్కచేయకుండా బారులు తీరు ఉన్న ఓటర్లకు ఈవీఎంలు పనిచేయకపోవడంతో ఓటర్లకు శాపంగా మారింది. దీనితో క్యూ లైన్ లో ఉన్న ఓటర్లను అదుపు చేసేందుకు పోలీసులకు వారిని అదుపు చేసేందుకు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. చల్లవానితోటలో ఉన్న పోలింగ్ బూత్ లో కూడా మధ్యాహ్నం 12 గంటల సమయంలో కూడా కిలోమీటర్ దూరంలో బారులు తీరు ఉండడంతో వృద్ధులు పలు అవస్థలు పడ్డారు. కొంతమంది ఎండ వేడి ను తట్టుకోలేక సమీపంలో ఉన్న బలవంతులలో తల దాచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రిల్లివలసలో కొంతమంది వాలంటీర్లు పోలింగ్ బూత్ లో ఉన్నారంటూ అధికార పక్షంపై ప్రతిపక్ష నాయకులు గొడవలకు దిగడంతో స్వల్ప స్థాయి వాదులాటలు జరగగా పోలీసులు వారిని అదుపు చేశారు. చౌడువాడలో కూడా ఇరు పార్టీలకు చెందిన వారు గొడవలకు దిగడంతో వారిని పోలీసులు అదుపు చేయడంతో సమస్య సద్దుమణిగింది.

## ఓటు హక్కు వినియోగించుకున్న ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు

### క్యూ లైన్ లో నిలబడి ఓటు వేసిన జిల్లా కలెక్టర్

**పార్వతీపురం, మే 13, మేజర్‌న్యూస్:** మన్యం జిల్లాలో జిల్లా ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని కుటుంబ సమేతంగా తమ ఓటు హక్కును వినియోగించుకొని స్ఫూర్తిగా నిలిచారు. సోమవారం జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా యంత్రాంగం తో పాటు ప్రజలంతా ప్రారంభ సమయం ఉదయం 7 గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఉత్సాహం చూపించడం గమనార్హం. పార్వతిపురం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటుచేసిన బూత్ నెంబర్ 33 నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆయన సతీమణి కరుణతో కలిసి దాదాపు గంటసేపు క్యూ లైన్ లో నిలబడి ఓటు హక్కును వినియోగించుకున్నారు. అదే పోలింగ్ కేంద్రంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక ఓటు వేయగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పోలింగ్ కేంద్రంలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

పార్వతిపురం నియోజకవర్గ నుండి అధికార వైసీపీ తరపున పోటీ చేసిన అలజంగి జోగారావు తన స్వగ్రామం చిలకలపల్లిలో, విపక్ష తేదేపా అభ్యర్థి బోనాల విజయ్ చంద్ర నర్సిపురం గ్రామంలో, సాలూరు నియోజకవర్గం వైసీపీ టిడిపి అభ్యర్థులు పీటిక రాజన్న దొర, గుమ్మడి సంధ్యారాణిలు సాలూరు పట్టణంలో, పాలకొండ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి వి కళావతి తన స్వగ్రామం వండవలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.

అలాగే అరకు పార్లమెంట్ నుండి వైసీపీ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన గుమ్మ తనుజారణి కుటుంబ సభ్యులతో కలిసి హుకుంపేట మండలంలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈసారి ఎన్నికల్లో తమ వంతు పాత్ర పోషించేందుకు అధిక సంఖ్యలో యువత, నిరుద్యోగులు అలాగే వృద్ధులు వికలాంగులు ఉత్సాహంతో ముందుకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవడం స్పష్టంగా కనిపించింది.

## మన్యం జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన పోలింగ్ ప్రక్రియ

### - పోలింగ్ లైన్‌లో హిజ్రా అకస్మిక మృతి - చెదురు మధురు ఘటనలు తప్పితే అంతా ప్రశాంతం -

### జిల్లాలో సాయంత్రం ఐదు గంటలకు 63.51 శాతం పోలింగ్ నమోదు

**పార్వతీపురం, మే 13, మేజర్‌న్యూస్:** పార్వతిపురం మన్యం జిల్లాలో సోమవారం నాడు చేపట్టిన ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లావ్యాప్తంగా పాలకొండ కురుపాం పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల్లో కొత్త జిల్లా ఏర్పడిన తర్వాత మొదటిసారిగా జరిగిన ఎన్నికలు ఒకటి రెండు చోట్ల చెదురు మధురు ఘటనలు తప్పితే ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో 783440 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించాల్సి ఉన్నప్పటికీ సాయంత్రం ఐదు గంటల సమయానికి అంజన సమాచారం మేరకు రమారమి 63.51 శాతం పోలింగ్ నమోదయింది. గత ఎన్నికలకు భిన్నంగా ఈసారి ఎన్నికల్లో ఉదయం ప్రారంభ సమయం 7 గంటల నుండి పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోవడానికి బార్లు థియరీ క్యూ కట్టడం కనిపించింది. జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల్లో నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రక్రియ ప్రారంభ కాగా పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం జోగంపేటలో ఏర్పాటుచేసిన 114 పోలింగ్ బూత్ లో ఈవీఎం మరణించడంతో గంట 20 నిమిషాల పాటు ఆలస్యంగా ప్రారంభమైంది.

**కురుపాంలో విషాదకర ఘటన..**

కృప నియోజకవర్గం గుమ్మలక్ష్మీపురం మండలం పెద్దకర్జ గ్రామానికి చెందిన హిజ్రాలు బిడ్డిక రాజారావు (55 సంవత్సరాలు) వడదెబ్బను తట్టుకోలేక శ్రోకోల్పోయి అక్కడికక్కడే మృతి చెందారు. జిల్లా వ్యాప్తంగా పాలకొండ నియోజకవర్గంలో 67.82 శాతం, కురుపాం నియోజకవర్గంలో 61 శాతం, పార్వతీపురం నియోజకవర్గంలో 68.21 శాతం, సాలూరు నియోజకవర్గం లో 57.02 శాతం మంది ఓటర్లు సాయంత్రం ఐదు గంటలకు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పూర్తి గణాంకాలు తదుపరి తెలియాల్సి ఉంది. జిల్లాలో కొన్నిచోట్ల పోలింగ్ ప్రక్రియ ముగింపు సమయానికి కొద్ది ముందుగా వందలాదిమంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు కేంద్రాలకు చేరుకోవడంతో ఆయా కేంద్రాలలో ఆలస్యంగా పోలింగ్ ప్రక్రియ ముగింపు కార్యక్రమం జరిగింది.

### ముగిసిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అక్కడక్కడ

## చెదురుమదురు సంఘటనలు తప్ప ఎన్నికలు ప్రశాంతం

**లక్కవరపుకోట, మే 13, మేజర్‌న్యూస్:** మండలం లో 2024 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రశాంతంగా ముగిసింది ఈ ఎన్నికలను ఇరుపార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం తో ఎక్కడ వున్నా ఓటర్లను పోలింగ్ బూత్ లకు తరలించారు మధ్యాహ్నం సాయంత్రం ఆరు గంటలకు ఎస్ కోట నియోజక వర్గంలో 68% పోలింగ్ నమోదు కాగా సాయంత్రానికి అన్ని పోలింగ్ కేంద్రాల లో జనాలు కిక్కిరిసి పోయారు దీనికా రణంగా అక్కడక్కడా తోపులాటలు జరిగాయి ఈ సారి ఓటింగ్ లో పాల్గొనే వారి సంఖ్య పెరిగినా అందుకు తగ్గట్టు పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయజాపోవడంతో క్యూ లైన్లలో తోపు లాటలు పెరిగిపోయాయి రంగరాయపురం పోలింగ్ కేంద్రం లో 132 పోలింగ్ బూత్ కి సంతపేట రంగరాయపురం గ్రామాల ఓటరులు ఒకేసారి రావడం తో తోపులాట జరిగింది ఎంపీడీఓ రూపేష్ వచ్చి ఎంత సర్ది చెప్పిన ఓటర్లు తోపులాట మానలేదు పోలీస్ ఒక్కడే ఉండడం తో ఏమి చేయలేక చేతులు ఎత్తేసారు ఇలాగే మరికొన్ని కేంద్రాలలో తోపులాట జరిగింది ఏది ఏమైనా ఎన్నికలు మండలం లో ప్రశాంతంగా జరిగాయనే చెప్పాలి కాసాపేట లో టీడీపీ అభ్యర్థిని కోళ్ల లలిత కుమారి తన ఓటు వేశారు సాయంత్రం ఆరుగంటల వరకు ఓటు వేసే అవకాశం ఇవ్వడము తో చివరిలో రద్దీ పెరిగింది అని ఎండ వలన ఉదయం కంటే సాయంత్రం రద్దీ పెరిగింది అని ఎటువంటి అవాంఛనీయా సంఘటనలు అల్లర్లు జాగాలేదని ఎల్ కోట ఎస్ ఐ గోపాలరావు తెలిపారు.

## మోడల్ పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక అలంకరణ

### పెద్దూరు, గరుగుబిల్లిలోని రెండు పోలింగ్ కేంద్రాలకు ప్రత్యేక అలంకరణ



**గరుగుబిల్లి, మే 13, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కురుపాం నియోజక వర్గ పరిధిలోని పెద్దూరు గరుగుబిల్లి గ్రామ పంచాయతీల్లోని రెండు పోలింగ్ కేంద్రాలు మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఎంపికయ్యాయి ఈ మేరకు సోమవారం సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా మోడల్ పోలింగ్ కేంద్రాలుగా ఎంపికైన పెద్దూరు గ్రామంలోని 234, గరుగుబిల్లి గ్రామంలోని 236 పోలింగ్ కేంద్రంలో పోలింగ్ కేంద్రమును ఎంపిక చేసిన నేపథ్యంలో ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు పోలింగ్ కేంద్రానికి ఓటర్లు వెళ్లేందుకు రైలింగ్ లు ఏర్పాటు చేయడంతో పాటు గ్రీన్ కార్పెట్ ను వేశారు. ఈమేరకు మోడల్ పోలింగ్ కేంద్రాలకు బిఎల్వోలు తుమరాడ నాగరాజు, దేగల శ్రీజ, ఉద్దవోలు కరుణాకర్ లు ప్రత్యేక అలంకరణ చేశారు.

## ప్రశాంతంగా ముగిసిన సార్వత్రిక ఎన్నికలు

### - ఉదయం 7 గంటలకే బారులు తీరిన ఓటర్లు

### - ఓటుహక్కు వినియోగించుకున్న ఎంపీపీ రామారావు,జడ్పీ వైస్ చైర్మన్ బాపూజీనాయుడులు



**గరుగుబిల్లి, మే 13, మేజర్‌న్యూస్:** మండలంలో సార్వ త్రిక ఎన్నికలు సోమ వారం ప్రశాంతం గా ముగిశాయి. ఈ మేరకు ఆయా గ్రా మాల్లోని పోలిం గ్ కేంద్రాల వద్ద తమ ఓటు హక్కును విని యోగించుకు నేందు కు ఉదయం ఏడు గంటల నుంచి ఓటర్లు బారులు తీరా రు. పోలింగ్ ప్రారం భమైన కొంత సమయం తరువాత పలు గ్రామాల్లోని ఈవీఎంలు మొరాయించడంతో యుద్ధ ప్రాతిపదికన సాంకేతిక నిపుణులు సరిచేసి పోలింగ్ మరల ప్రారంభమయ్యేలా చర్యలు చేపట్టారు. అదే విధంగా పోలింగ్ కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యంతో పాటు ఎండ లేకుండా ఉండేలా టెంట్లను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎన్నికల కమిషన్ నిబంధన ప్రకారం పూర్తిస్థాయిలో సౌకర్యాలను ఏర్పాటు చేశారు. దివ్యాంగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీల్ చైర్ లను ఏర్పాటు చేశారు. అదే విధముగా మండల పరిధిలోని మరుపెంట గ్రామం లో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావుతో పాటు, సర్పంచ్ ఊరికి నిర్మల రావివలస గ్రామం లో ఉమ్మడి జిల్లాల జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయు డులు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. రావుపల్లి గ్రామంలో సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్), గరుగుబిల్లి గ్రామంలో సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి, నాగూరు గ్రామంలో సర్పంచ్ కేతిరెడ్డి శిరీష, పెద్దూరు గ్రామంలో ఉపసర్పంచ్ తెర్లి ఎల్లం నాయుడు, బి వి పురంలో సర్పంచ్ బొత్స లక్ష్మి, తదితరులు తమ ఓటు హక్కును విని యోగించు కున్నారు. అదేవిధంగా మును పెన్నడు లేని విధంగా ఉపాధి నిమిత్తం వేరే ప్రాంతం వెళ్లిన ఓటర్లు అధిక సంఖ్యలో తరలి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఐదేళ్లకోసారి వచ్చే ఓట్ల పండగ

**పలాస/మందస, మే 13, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో సుమారు 60 రోజులుగా సాగిన ప్రచారంలో ఓటర్ల చుట్టూ అభ్యర్థులు తిరిగారు. ఓటర్ల కరుణా కటాక్షం కోసం పరితపించారు. ప్రధాన పార్టీ అభ్యర్థులు చావోరేవో అన్నట్లుగా ప్రచారం చేశారు. ఇంట్లో ఎసి, బయటకు వస్తే ఎసి వాహనాల్లో తిరిగే అభ్యర్థులు మండుటెండను సైతం లెక్క చేయలేదు. నరసన్నపేట వైసిపి అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ డిప్యూటీ సిఎంగా ఉన్న సందర్భంలో చేసిన వ్యాఖ్యలు అందరికీ గుర్తుండే ఉంటుంది. చెరువు గట్లపై కూర్చొని పని చేయకుండానే డబ్బులు తీసుకుంటున్నారని, ఉపాధి హామీ వృథా అని అప్పట్లో వ్యాఖ్యానించారు. కొందరు అభ్యర్థులు వినూత్న ప్రచారాలు చేపట్టారు. శ్రీకాకుళం అభ్యర్థి గొండు శంకర్ శ్రీకాకుళం నగరంలోని ఓ ఇంటికి వెళ్లి చింతపండు పిక్క తీశారు. ఎంపీ రామ్మోహన్‌నాయుడు మేకపిల్లను మెడలో వేసుకుని గొర్రెల కాపరి అవతారం ఎత్తారు. మరికొందరు హెూటల్‌లో టీ చేయడం, నూడిల్స్ చేయడం వంటి పనులు చేశారు. ప్రచారం సందర్భంగా పలు వృత్తుల వారిని, పలు రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను కలుసుకున్నారు. ఈసారి ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా అభ్యర్థుల తరుపున వారి కుటుంబసభ్యులూ విస్తృతంగా తిరిగారు. కొత్తగా బరిలో నిలిచిన వారు అసెంబ్లీలో అడుగుపెట్టాలని మరింత కష్టపడి పనిచేశారు. గతంలో ఓటమిపాలైన వారు ఈసారి ఎలాగైనా గెలవాలని పట్టుదలగా ప్రచారం చేశారు. తమ పార్టీలు ఇచ్చిన హామీలు, మేనిఫెస్టోలను జనంలోకి తీసుకువెళ్లారు. అవి ఎంతవరకు వారిని గట్టెక్కిస్తాయన్నది చూడాల్సి ఉంది. అధికారం కోసం పరితపిస్తున్న వైసిపి, టిడిపి అభ్యర్థులెవరూ జిల్లాలోని ప్రధాన సమస్యలను ప్రస్తావించిన పాపాన పోలేదు. కూలదోసిన కోడిరామ్మూర్తి స్టేడియాన్ని కొత్తగా నిర్మాణం చేపట్టే విషయంలో వైసిపి అభ్యర్థి ధర్మాన ప్రసాదరావు, టిడిపి అభ్యర్థి గొండు శంకర్ నోట నుంచి కనీసం మాట రాలేదు. అర్ధాంతరంగా ఆపేసిన శ్రీకాకుళం-ఆమదాలవలస రోడ్డు ఎప్పుడు పూర్తి చేస్తారో ఎవరూ చెప్పలేకపోయారు. జీడి పిక్కలకు సంబంధించి మద్దతు ధరపై పలాస అభ్యర్థి గౌతు శిరీష అక్కడక్కడా మాట్లాడినా, వైసిపి అభ్యర్థి సీదిరి అప్పలరాజు మాటమాత్రంగానైనా హామీ ఇవ్వలేదు. జిల్లాలో ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న వంశధార ఫేజ్-2 స్టేజ్-2, ఆఫ్‌షోర్ వంటి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని ఎవరూ తమ ప్రచారంలో చెప్పకపోవడం, ఆ అంశాన్ని పెద్దగా సీరియస్‌గా తీసుకున్నట్లు కనిపించడం లేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు తమ పార్టీ అభ్యర్థుల తరుపున చేసిన ప్రచారంలోనూ ఇచ్చిన హామీలు జనాన్ని ఏ మాత్రం ఆకట్టుకోలేకపోయాయి. జిల్లాలో రెండు పర్యాయాలు ప్రచారానికి వచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల కాలంలో చేపట్టిన సంక్షేమ పథకాలపై ప్రసంగించారు తప్ప జిల్లా అభివృద్ధికి ఏం చేయదలుచుకున్నారో ఒక్క మాట చెప్పలేదు. మూడు పర్యాయాలు జిల్లా పర్యటనకు వచ్చిన చంద్రబాబు ఇచ్చిన హామీలు చూస్తే చాంతాడంత ఉంటుంది.

ప్రచారం చేపట్టిన ప్రతి ప్రాంతానికీ తెగ హామీలు గుప్పించారు. వీటిని జనం ఎంతవరకు నమ్మారని తెలుసుకోవాలంటే, వచ్చే నెల నాలుగో తేదీన చేపట్టే ఓట్ల లెక్కింపు వరకు నిరీక్షించాల్సిందే.

## ప్రశాంతంగా ముగిసిన పోలింగ్



**పలాస/మందస, మే 13, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లాలో పలాస నియోజకవర్గంలో ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం పోలింగ్ ప్రక్రియ ప్రారంభమయ్యింది. అక్కడక్కడా ఈవిఎం ల్లో స్వల్ప అవాంతరాలు తలెత్తగా, వెంటనే అధికారులు స్పందించి సరిచేశారు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. పలు చోట్ల అంగన్ వాడీ సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నపిల్లల సంరక్షణా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల కోసం వీల్ ఛైర్లు అందుబాటులో ఉంచారు. పోలింగ్ కేంద్రాల్లోకి చేరుకోవడానికి ర్యాంపులు కూడా ఉండటంతో దివ్యాంగులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందీ కలగలేదు. అంధులకోసం అభ్యర్థుల జాబితాలను బ్రెయిలీ లిపిలో పోలింగ్ కేంద్రాలవద్ పోలింగ్ బూత్‌ల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వచ్చారు. పాఠశాలలో తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.


## ఓటుతో ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి

### మొదటిసారి ఓటు వేసిన యూత్ పిలుపు



**నరసన్నపేట, మే 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలీస్ స్టేషన్లో మొదటిసారి ఓటు హక్కు పొందిన యువకులు ఉత్సాహంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటు చాలా విలువైనదని ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని, ప్రజా ప్రతినిధులను ఎన్నుకొనే అవకాశాన్ని భారత రాజ్యాంగం మనకు అందించిందని ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని విజ్ఞప్తి చేసిన యువతీ యువకులు బోయిన యశ్వంత్, గుడ్ల కృష్ణ సంపత్, పొట్నూర్ రిషిత, మార్పు గాయత్రి ,తంగుడు సాయి శృతి,బోయిన నిఖిత. వీరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు క్యూ లైన్‌లో వేచి ఉండి బాధ్యతాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ప్రశాంతంగా ఎన్నికలు



**బాడంగి, మే 13, మేజర్‌న్యూస్:** బాడంగి మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికలు సక్ర మంగా ప్రశాంతంగా జరిగాయి ముగడ గ్రామంలో మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మ నాయుడు, బాడంగి గ్రామంలో జెడ్పిటిసి పెద్దింటి రామారావు, కోడూరు గ్రామంలో ఎంపీపీ భోగి గౌరీ వారి స్వగ్రామాలలో ఓటు హక్కును వినియోగించుకున్నారు ముగడ గ్రామంలో మొరాయించిన ఈవీఎం సుమారుగా రెండు గంటలు పైగా పోలింగ్ 181 బూత్ వద్ద నిలిచిపోయింది ఇంజనీర్లు వచ్చి బాగు చేసీ సారు తదుపరి యధావిధిగా పోలింగ్ జరుగింది చిన్న చిన్న సంఘటన లు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి బాడంగి ఎస్ఐ ఆర్ జయంతి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పోలీసులు ఎటువంటి ఘర్షణలు సంఘటనలు జరగకుండా పోలీస్ విధులను సక్రమంగా వినియోగిం చడం పట్ల అందరూ హర్షం వ్యక్తం చేశారు.

## కొత్తూరు మండలంలో పోలింగ్ ప్రశాంతం



**కొత్తూరు, మే 13, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలో పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు తమ ఓటుహక్కుల వినియోగించు కొన్నారు. ఉదయం ఏడు గంటలకే ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించు కోడానికి పోలింగ్ కేంద్రాల వద్ద బారులు తీరడం గమనార్హం. సాయంత్రం ఐదు గంటలకు 65.25 శాతం పోలింగ్ నమోదైంది.మండలంలో ఇ వి యం లు మందకొడి గా సాగడం తో పలు కేంద్రాల్లో పోలింగ్ ఆలస్యంగా జరిగింది. ఎండ తీవ్రంగా ఉండడం తో కొన్ని గ్రామాల్లో ఓటర్లు కేంద్రాలకు తక్కువ మంది వచ్చారు. మూడు గంటల మేఘావృతం తో వీదుదు గాలులు వీచి వర్షంపడడం తో పలు గ్రామాల్లో పోలింగ్ కు కొద్దిపాటి అంతరాయం ఏర్పడింది.సాయంత్రానికి వాతావరణం చల్లబడడం ఓటర్లు ఓటు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు చేరుకొని ఆరు గంటల తర్వాత బారులు తీరి ఓటు హక్కు కోసం వేచి ఉన్నారు, పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం దిమిలి పంచాయతీ పరిది లో గల అతి చిన్న పోలింగ్ కేంద్రం బొడ్డగూడ లో 129 మంది ఓటర్లు ఉండగా 103 మంది తమ ఓటుహక్కు వినియోగించు కొన్నారు. ఎన్నడూ లేని విధంగా స్థానిక సంస్థల ఎన్నికలు తలపించే విధంగా వలస ఓటర్లు ఇతర ప్రాంతాల నుండి ప్రైవేట్ బస్సుల్లో గ్రామాలకు తీసుకొని వచ్చి ప్రతిష్టాత్మంగా పలు పార్టీలు ఓట్లు వేయడం గమనార్హం. వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే రెడ్డి శాంతి మాతల, నివగాం, వసప, కుంటిభద్ర, కొత్తూరు పారాపురం, గ్రామాల తో సహా పలు పోలింగ్ కేంద్రాలు సందర్శించారు. దేశం అభ్యర్థి మామిడి గోవిందరావు కొత్తూరు మండలంలో పలు పోలింగ్ కేంద్రాలు సందర్శించి ఓటింగ్ సరళి ని పరిశీలించారు.

## వీఆర్వో మారెళ్ళ సేవ బేస్

### వృద్ధులకు, దివ్యాంగులకు వీల్ చైర్‌లో తరలింపు



**నరసన్నపేట, మే 13, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్లో ఓటు హక్కు వినియోగానికై ఎంతో ఆత్రుతతో వచ్చిన దివ్యాంగ, వృద్ధ ఓటర్లకు, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది సహకరిస్తూ వారిని వీల్ చైర్ లో కూర్చోబెట్టి పోలింగ్ కేంద్రానికి తరలించారు. వారిని జాగ్రత్తగా తరలించి, ఓటు వేయించి, తిరిగి వారి వాహనాల దగ్గరకు చేర్చేందుకు వీఆర్వో మారెళ్ళ అప్పలనాయుడు చురుకుగా పాల్గొన్నారు. వృద్ధుల పట్ల రెవెన్యూ అధికారి అప్పలనాయుడు చూపిన చొరవకు వృద్ధులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ గతంలో ఎన్నడూ ఇటువంటి సహాయ సహకారాలు అందించలేదని, తమ ఓటు హక్కు వినియోగం ఆనందదాయకంగా జరిగిందని, ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఈ విధమైన సదుపాయాలు కల్పించిన ఎన్నికల అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

